


**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15–21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452




**కావలెను**

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315291

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# అరచేతిలో అభ్యర్థుల చరిత్ర

- 'నో యువర్ క్యాండిడేట్' పేర ప్రత్యేక యాప్
- ఓపెన్ చేస్తే బయోడేటా బహిర్గతం
- పోటీ చేస్తున్న వారి వివరాలన్నీ నిక్షిప్తం

**శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు తెల్సుకోవాలనుకుంటున్నారా? వెంటనే 'నోయువర్ క్యాండిడేట్' యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోండి. ఆ మరుక్షణమే వారి చరిత్ర మీ అరచేతిలో ఉంటుంది. ఈ యాప్‌ను ఓపెన్ చేస్తే అభ్యర్థుల పూర్తి వివరాలతో పాటు, అనేక అంశాలు కూడా తెలుసుకోవచ్చు. వాటిని గమనిస్తే అభ్యర్థుల వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక, రాజకీయ, నేర చరిత్ర కూడా తేటతెల్లమవుతుంది.**

**-కలెక్టరేట్, నవంబర్ 9**

దేశంలో సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతుండగా, దానిని సద్వినియోగం చేసుకునేందుకు అన్ని వర్గాలు పోటీ పడుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్‌లోని వివిధ రంగాలు ఇప్పటికే పెరుగుతున్న సాంకేతికతను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయి. తాజాగా, ఎన్నికల కమిషన్ కూడా తామేమీ తక్కువ కాదంటూ దీనిని వినియోగించుకుంటూ,




పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు తన దైన శైలిలో ముందుకు సాగుతోంది. గతంలో ఆఫ్‌లైన్ పద్ధతిలో మాత్రమే అభ్యర్థుల వివరాలు, ఆయా పార్టీల ప్రచారానికి అవసరమైన అనుమతులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై వచ్చే ఫిర్యాదులను ఎన్నికల సంఘం, సంబంధిత విభాగాలు స్వీకరించేవి. అయితే, 2018 ఎన్నికల నుంచి ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సేవలందిస్తోంది. ఇందుకోసం సివిజిల్, సువిధ లాంటి యాప్‌లను తీసుకొచ్చి, ప్లేస్టోర్‌లో పొందుపర్చింది. వీటిని ఎవరైనా ఆండ్రాయిడ్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకుని, నియమావళి ఉల్లంఘిస్తే ఫిర్యాదులు చేసేందుకు, వివిధ రకాల ప్రచారాలు చేసుకునేందుకు అవసరమైన అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. అలాగే, తాజాగా ఎన్నికల సంఘం మరో యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. 'నో యువర్ క్యాండిడేట్' పేర ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించి, విడుదల చేసింది. ఇందులో అభ్యర్థుల చరిత్రను నిక్షిప్తం చేస్తోంది. పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలతో పాటు వారి ఆస్తులు, కేసులు, తమకొచ్చే సంపాదన ద్వారా ప్రభుత్వానికి చెల్లిస్తున్న సుంకం, ఇత్యాధి వివరాలతో కూడిన అఫిడవిట్‌ను రిటర్నింగ్ అధికారికి అందజేస్తారు. దీనిని పరిశీలించిన సంబంధిత అధికారులు నామినేషన్ వేసిన రోజు సాయంత్రమే 'నో యువర్ క్యాండిడేట్ (కేవైసీ)' యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. కేవైసీని ఆండ్రాయిడ్ ఫోన్‌లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని, తెరిస్తే ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల చరిత్ర బహిర్గతమవుతుంది. అలాగే, ఏరోజుకారోజు వచ్చే నామినేషన్ల వివరాలు, అమోదించిన నామినేషన్లు, తిరస్కరించిన నామినేషన్లు, తిరస్కరణకు గల కారణాలు కూడా అందులో ఉంటాయి. అభ్యర్థికి సంబంధించి పూర్తి వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలనుకుంటే, వారిచ్చిన అఫిడవిట్లను కూడా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం ఈయాప్ ద్వారా కల్పించింది. అయితే, ఈ యాప్‌లో జాతీయ భాషలైన హిందీ, ఇంగ్లిష్ మాధ్యమాల్లో మాత్రమే వివరాలు పొందుపరుస్తారు. తమకు అనువైన భాషను ఎంచుకుని అఫిడవిట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులపై ఉండే అనుమానాలు కూడా నివృత్తి చేసుకోవచ్చని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొంటున్నారు. అలాగే, గతంలో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వారి వివరాలు, వచ్చిన నామినేషన్లు కూడా కేవైసీ యాప్‌లో ప్రదర్శిస్తున్నారు. గతంలో మాదిరిగా అభ్యర్థుల వివరాలు తెల్సుకోవాలనుకునే వారు కార్యాలయాల చుట్టూ తిరగడం, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయడం ఈ యాప్ ద్వారా తప్పుతుందనే అభిప్రాయాలను సామాజిక ఉద్యమకారులు వెల్లడిస్తున్నారు.

# నామినేషన్ల జాతర

- జిల్లావ్యాప్తంగా పోటాపోటీగా నామినేషన్లు
- ఒక్కరోజే 24 దాఖలు
- ధర్మపురి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్
- జగిత్యాల నుంచి డాక్టర్ ఎం సంజయ్ కుమార్

జగిత్యాల, నవంబర్9: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసేందుకు అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. ఈ నెల 3వ తేదీనే నామినేషన్ల ప్రక్రియ మొదలు కాగా, మంచి రోజు కోసం వేచి చూశారు. అందుకే మొదటి నాలుగు రోజులు అంతంత మాత్రమే రాగా, బుధ, గురువారాల్లో మంచి స్పందన వచ్చింది. బుధవారం 22 మంది, గురువారం 24 మంది దాఖలు చేశారు. జగిత్యాల జిల్లాలో మూడు నియోజకవర్గాలుండగా, కోరుట్ల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల బుధవారమే దాఖలు చేశారు. గురువారం జగిత్యాల నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్, బీజేపీ, అభ్యర్థులతో పాటు మరో ఆరుగురు అభ్యర్థులు దాఖలు చేశారు. ధర్మపురి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఇతర పార్టీలు, స్వతంత్రులు మరో ఏడుగురు నామినేషన్లను వేశారు. కాగా, జిల్లాలో ఇప్పటి వరకు జగిత్యాల నియోజకవర్గంలో 23 , కోరుట్లలో 16, ధర్మపురిలో 18 నామినేషన్లను దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు. కాగా, జిల్లా పరిధిలోకి వచ్చే చొప్పదండి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా సుంకె రవిశంకర్ గురువారం రెండో సెట్ దాఖలు చేశారు. వేములవాడ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా చల్మెడ లక్ష్మీనర్సింహారావు రెండు సెట్లు దాఖలు చేశారు.

# కాలి నడకన వెళ్లి.. ముడుపు కట్టి..

**బీఆర్ఎస్ ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం ముడుపు కట్టిన ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్**

వెల్గటూర్, నవంబర్ 09 : బీఆర్ఎస్ ధర్మపురి అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం వెల్గటూర్ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్ ఆధ్వర్యంలో రాజాక్కపల్లి నుంచి ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని పలువురు యువకులతో కలిసి 18 కి.మీ. దూరం వరకు కాలి నడకన ధర్మపురి లక్ష్మినరసింహ స్వామి ఆలయం వరకు వెళ్ళి ముడుపు కట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి కొప్పుల నామినేషన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో అప్షన్ సభ్యులు రియాజ్, ఎండపల్లి మండల యూత్ అధ్యక్షులు రామగిరి మల్లేశ్, సోషల్ మీడియా కన్వీనర్స్ చొప్పదండి సురేందర్, వన్నేల దామోదర్, కుశణపల్లి రవింరద్, బత్తిని భరత్, ధర్మాజీ సతీశ్, కూస మధుకర్, గాజుల భానేశ్, కోల చరణ్, గాజుల భానేశ్, అల్లే వెంకటేశ్, ద్యావనపల్లి ఎల్లయ్య, రామిల్ల సనిల్, రంగు భూమయ్య, బచ్చల కుమార్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ముడుపు కడుతున్న వెల్గటూర్ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్ , నాయకులు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులు



అవార్డులను అందుకున్న ఉద్యోగులతో ఆర్ఎం సుచరిత, డిప్యూటీ ఆర్ఎంలు

తెలంగాణచౌక్, నవంబర్ 9: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని డిపోల పరిధిలో 2023–24 సంవత్సరానికి గానూ జూలై నుంచి సెప్టెంబర్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 28 మంది ఉద్యోగులకు బస్టాండ్ కాంప్లెక్స్ ఆవరణలోని సమావేశ మందిరంలో ఆర్ఎం సుచరిత ప్రగతి చక్రం అవార్డులతోపాటు ప్రశంసా పత్రం, రూ. 750 చొప్పున నగదు అందజేశారు. వారిని శాలువాలతో సత్కరించారు. ఆర్ఎం మాట్లాడుతూ, ఉద్యోగులు అంకిత భావంతో సేవలందించాలని సూచించారు. అవార్డులు ఉద్యోగుల బాధ్యతను పెంచుతాయన్నారు. అవార్డులు పొందిన ఉద్యోగులను మిగతా ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సంస్థ ఆర్థికాభివృద్ధిలో ఉద్యోగుల ప్రాత కీలమన్నారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. పండుగ రోజుల్లో విశ్రాంతి తీసుకోకుండా ప్రయాణికులకు సేవలందించిన అధికారులకు, సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు. దీపావళి సందర్భంగా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఉత్తమ బస్ స్టేషన్‌గా ఎంపికైన వేములవాడ బస్‌స్టేషన్ సిబ్బందిని అభినందించి, రూ. 5000 నగదు అందించారు. ఇక్కడ డిప్యూటీ ఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ చంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల ఫిర్యాదులు నేరుగా చేయవచ్చు

కలెక్టరేట్,నవంబర్ 09: జిల్లాలో జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో అభ్యర్థులు గానీ, ఆయా పార్టీలు గానీ ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే, తమకు నేరుగా ఫిర్యా దు చేయవచ్చని, అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు సీఆర్ ప్రసన్న, ఎంఆర్ రవికుమార్‌లు తెలిపారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, కరీంనగర్,చొప్పదండి సెగ్మెంట్లకు సంబంధించి సిఆర్ ప్రసన్న (ఫోన్ నెం. 8977114562), మానకొండూర్, హుజురాబాద్ సెగ్మెంట్లకు ఎంఆర్ రవికుమార్ (8121292341)లకు ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ఫిర్యాదులు చేయదల్చుకున్న వారు నేరుగా గానీ, తమ ఫోన్ నెంబర్లకు గానీ ఆధారాలతో సంప్రదించాలని సూచించారు. తమకు అందించే ఫిర్యాదుల ఆధారంగా వాటిని పరిశీలించి, చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.